16-05Pg3exHMNWJQE:Layout 1 16/05/23 12:04 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం fb.com/vaartha
PUBLISHED FROM ANANTAPUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
16-5-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 105, పేజీలు : 08+4 వెల : 6.50

బ్రిటన్ పర్యటనకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

కర్ణాటకలో బిజెపి సమూల ప్రక్షాళన

5లో

# రైతు ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు



## ● మార్కెటింగ్ బాధ్యత ప్రభుత్వానిదే ● ధాన్యం సహా తడిసిన వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తాం ● పత్తి, మొక్కజొన్న, ఉద్యానవన రైతులకు అండగా ఉంటాం: సిఎం జగన్

**విజయవాడ.మే15,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెట్ కల్పిస్తోందని సిఎం జగన్ పునరుద్ఘాటించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యపు ప్రతి గింజను ప్రభుత్వం గిట్టుబాటుధరతో కొనుగోలు చేస్తోంద న్నారు. ఇప్పటికే ఆ దిశలో చర్యలు చేపట్టామ న్నారు. తడిసిన మిర్చి కొనుగోలు,మంచి ధర కల్పన చర్యలు తీసుకుంటుందన్నారు. మొక్క జొన్న, పత్తి,ఉద్యాన పంట రైతులకు అండగా ఉంటామన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు గిటుబాటు ధర కల్పన తదితరంశాలపై సిఎం జగన్మోహనరెడ్డి కీలకాదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రతి మండలా నికి ఒక శీతలగిడ్డంగి(కోల్డుస్టోరేజీ) నిర్మిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతులు ఆర్ధికంగా నిలద్రొక్కునేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చుకైనా వెనుకంజ వేయదని స్పష్టం చేసారు. రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయ వనరుగా వున్న వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు. రైతులకు ఉద్యాన పంటలతో పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు.

వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామ న్నారు. వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు, శీతల గిడ్డంగుల నిర్మాణంతో సహా వివిధ సంక్షేమ పథకాల అమలు, రైతు భరోసా కేంద్రాలు. పనుల పురోగతిపై అధికారులను నుంచి అప్డేట్ సమాచా రాన్ని సిఎం జగన్ ఎప్పటికప్పుడు తీసుకుంటు న్నారు. రాష్ట్ర సమాచార శాఖ అధికారుల ద్వారా లభించిన వివరాలను అనుసరించి ఆయా అంశా లపై ఆయన అధికారులకు మార్గదర్శకాలు ఇస్తూ మన ప్రభుత్వం అంటే రైతు పక్షపాతి నమ్మకం రైతులో సడలనివ్వకూడదన్నారు.గ్రామాల్లో ఏదీ కావాలన్నా లంచంలేకుండా పనులు చేసుకోవచ్చు నన్నారు మార్కెటింగ్ శాఖకు వ్యవసాయ ఉత్పత్తుల విక్రయం బాధ్యతలు కీలకంగా అప్పగించా మన్నారు. రైతుల ఉత్పత్తులకు డిమాండ్ తీసుకు రావడం వాటి కొనుగోలు జరిగేలా చేయడం ఆ శాఖ బాధ్యత అని ఆయన స్పష్టం చేసారు.దేశ వ్యాప్తంగా ఏయే పంటలకు ఎక్కడెక్కడ డిమాండ్ ఉంది అన్న వివరాలతో పాటు,అన్ని చోట్ల వ్యాపా రులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించా లన్నారు,. ఆ మేరకు డేటా బేస్ రూపొందించాలని సిఎం జగన్ సూచించారు..ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్, మండల, నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు.టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు.

టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా, ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాల న్నారు. పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని,మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తుతు న్నాయన్నారు. ఈ పరిస్థితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి,చీనీ, టమోటా, బత్తాయి, నిమ్మ ఇతర పంటల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. రైతు తన పంటను అమ్ముకునేలా మార్కెటింగ్ శాఖ తోడ్పాటు అందించాలన్నారు. కనీస గిట్టుబాటు ధర రాని పక్షంలో ధరల స్థిరీకరణ నిధితో ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. ≫2



# కొలిక్కిరాని కర్ణాటకం

## ఢిల్లీకి రావాలని ఇద్దరునేతలకు వర్తమానం

### హైకమాండ్‌ను కలిసేందుకు సిద్ధరామయ్య యత్నాలు

### 135 మంది మద్దతు నాకే.. డికెఎస్

**న్యూఢిల్లీ, మే 15:** కర్ణాటకలో భారీ మెజార్టీతో గెలిచిన కాంగ్రెస్ పార్టీలో ఇపుడు ముఖ్యమంత్రి అభ్యర్థిపై నెలకొన్న ఉత్కంఠ ఇప్పటికీ వీడలేదు. సిఎం రేసులో ఉన్న ఇద్దరునేతల్లో ఎవరిని వరిస్తుందన్న అంశంపై ఇప్పటికీ అధిష్టానం కొలిక్కి తీసుకురా లేదు. ఇరువురు నేతలను ఢిల్లీకి రమ్మన్న హైకమాండ్ ఆదేశా లతో సిద్ధరామయ్య ఇప్పటికే ఢిల్లీలో మకాంవేసారు. డికె మాత్రం అస్వస్థతగా ఉందని చివరినిమిషంలో పర్యటనను రద్దుచేసుకున్నారు. రేసులో ఉన్న ఇద్దరు నేతల్లో మాజీ సిఎం వెనువెంటనే ఢిల్లీకి పయనంకడితే సీనియర్ నాయ కుడు, ట్రబుల్‌షూటర్ డికెశివకుమార్ మాత్రం బెంగళూరు లోనే ఉండిపోయారు. పైగా సిద్ధరామయ్యకు ఆల్‌దిబెస్ట్ చెప్పడంతో దాదాపుగా ముఖ్యమంత్రి పదవి ఎవరిని వరించిందన్నది అర్థం అయిపోయిందనే చెపుతు ≫2



## ఆర్-5జోన్‌పై స్టేకు 'సుప్రీం' తిరస్కృతి

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో పేదలకు భూముల పంపిణీకి సంబంధించి ప్రభుత్వం ఆర్5 జోన్ ఏర్పాటు చేస్తూ జారీ చేసిన జీవోపై సుప్రీంకోర్టుకు వెళ్ళిన రైతులకు సుప్రీం కోర్టులోను చుక్కెదు రైంది. ఈ కేసులో ఆర్5 జోన్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలంటూ హైకోర్టును ఆశ్రయిం చిన రైతుల పిటిషన్ ఆకోర్టు ఇటీవల కొట్టే సింది. సీఆర్డీఏకు అప్పగించిన ఈ భూముల విషయంలో ప్రభుత్వ నిర్ణయాల్లో జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం చేసింది.దీంతో హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ రైతులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.ఈ కేసును విచా రణకు స్వీకరించిన సుప్రీంకోర్టు హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై స్టేఇవ్వలేమని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ రాజేశ్ బిందాల్‌తో కూడిన ధర్మా సనం స్పష్టంచేసింది. అంతే కాకుండా రాజ ధాని అమరావతి పరిధిలోని ఆర్-5 జోన్ వ్యవహారానికి సంబంధించి మరో కీలక ఆదేశ మిచ్చింది.అమరావతిపై పిటిషన్లు విచారణను మరో బెంచ్ చూస్తోందని, అటువంటి సంద ర్భంలో తాము కేసు విచారించడమ సరికాదని అభిప్రాయపడింది. శుక్రవారం లోపు ఈ పిటి షన్లపై విచారణ సంబంధిత దర్మాసనం ముందు లిస్ట్ చేసేందుకు అనుగుణంగా ప్రధాన న్యాయమూర్తి నుంచి తగిన సూచనలు తీసుకోవాలని రిజిస్ట్రీని ఆదేశించింది.



శాసన మండలి చైర్మన్ మోషేన్‌రాజుతో ప్రమాణస్వీకారం అనంతరం నూతన ఎంఎల్‌సీలు

## నూతన ఎమ్మెల్సీల ప్రమాణస్వీకారం

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలికి రాష్ట్రంలోని వివిధ స్థానిక సంస్థల నుండి ఎన్నికైన 8 మంది నూతన ఎంఎల్‌సీలు సోమవారం ప్రమాణస్వీకారం చేసారు.శాసనమండలి చైర్మన్ కోయ్యే మోషేన్‌రాజు నూతన సభ్యులతో ప్రమాణం చేయించారు. రాష్ట్రశాసనసభ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పిపికు రామాచార్యులు నూతన ఎంఎల్‌సీల పేర్లు వరుస క్రమంలో పిలువగా వారితో మండలి చైర్మన్ మోషేన్ రాజు ప్రమాణం చేయించారు. ఎమ్మెల్సీలుగా కడప స్థానిక సంస్థల నుండి ఎన్నికైన సి,రామసుబ్బా రెడ్డి, నెల్లూరు స్థానిక సంస్థల నుండి ఎన్నికైన మేరిగ మురళీధర్, పశ్చిమగోదావరి స్థానిక సంస్థల నుండి ఎన్నికైన కవురు శ్రీనివాసరెడ్డి, వంకా రవీంద్రనాథ్, తూర్పుగోదావరి స్థానిక సంస్థల నుండి ఎన్నికైన కుడిపూడి సూర్యనారాయణరవు,శ్రీకాకుళం స్థానిక సంస్థల నుండి ఎన్నికైన నర్తు రామారావు, చిత్తూరు స్థానిక సంస్థల నుండి ఎన్నికైన సుబ్రహ్మణ్యం సిపాయి, కర్నూలు స్థానిక సంస్థల నుండి ఎన్నికైన డాక్టర్ ఎ,మధుసూదన్‌లు ప్రమాణం చేసారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బుడి ముత్యాలనాయుడు. మంత్రులు ధర్మాన ప్రసాదరావు,చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, కారుమూరి వెంకటనాగేశ్వరరావు, మేరుగు నాగార్జున, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి,శాసనసభ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాద రాజు, రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్,ఎంఎల్‌ఏ వరప్రసాద్, శాసనమండలి ఓఎస్డీ సత్యనారాయణరావు, శాసనమండలి ఉప కార్యదర్శి విజయరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నూతన ఎంఎల్‌సీలు శాసనమండలి చైర్మన్‌తో కలిసి ఫోటో దిగారు.ఎంఎల్‌సీలు బాధ్యతలు స్వీకరించిన వారిని మండలి చైర్మన్ మోషేన్‌రాజు అభినందించారు. మండలి విధి,విధానాలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు.మండలి నిర్దేశించిన అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

# చీటింగ్ 'చిట్‌ఫండ్'లకు 'ఇ-చిట్'తో చెక్

## - మంత్రి ధర్మాన ప్రసాదరావు



ఇ-చిట్స్ విధానాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొన్ని అరాచక శక్తులు అధికారం కోసం కుట్రలు చేస్తున్నాయని ఎపి రెవెన్యూశాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు సంచలన వ్యాఖ్యలు చేసారు.ఈ కుట్రలన్ని సిఎం జగన్‌ను కేంద్రీకరించి సాగిస్తున్నారన్నారు.ప్రజాబలం ముందు ఇవి నిలవలేవన్నారు. రాష్ట్రంలో చిట్‌పండ్ సంస్థల ఆర్థిక అరాచకాలను నియంత్రిస్తున్నామన్నారు. ఇందుకు అనుగుణంగా పలు నిబంధనలను తీసుకుని వచ్చామన్నారు.ఇ-చిట్స్ వ్యవస్థను రాష్ట్రంలో అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.సోమవారం ఆయన స్దానిక సంస్దలనుంచి ఎమ్మెల్సీలుగా ఎన్నికైన వారి ప్రమాణా స్వీకారోత్స వంలో పాల్గొన్నారు.సచివాలయ ప్రాంగణంలో రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ ద్వాకా చందాదారుల భద్రతే లక్ష్యంగా రాష్ట్రంలో అందరికి అందుబాటులోకి వచ్చే విధంగా 'ఇ-చిట్స్'ను ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డుతూ స్వాతంత్ర్యంవచ్చిన దాదాపు 80ఏళ్లు అవుతున్నా ఇంకా కొన్ని సామాజిక వర్గాలు వెనుకబడే ఉన్నాయన్నారు.గత ప్రభుత్వాలు ఈ పరిస్దితిని సరిదిద్దలేక పోయాయన్నారు.అటువంటి పరిస్థితుల్లో ఆ సామాజిక వర్గాలకు అండగా సిఎం జగన్ నిలిచారన్నారు. చట్ట సభల్లో వారికి ప్రాతినిధ్యం కల్పించారన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు కుట్ర జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. సిఎం జగన్ ప్రభుత్వాన్ని కూల్చడానికి ప్రయత్నాలు ఆరంభించారన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి సిఎం జగన్ అండగా నేనున్నానంటూ పథకాలు అందిస్తు న్నారన్నారు.బటన్ నొక్కివారికి సంక్షేమ పథకాల నగడు అందిస్తున్నా రన్నారు. చంద్రబాబు అనుసరించిన విధానాల వలన రాష్ట్రంలో ఇంకా 21 శాతం మంది అక్షరం ముక్కరాని వాళ్లు ఉన్నారన్నారు.ఎందుకు ఇలాంటి పరిస్దితి ఉందన్నారు.ఇది చంద్రబాబు పాలనలో లోపం కాదన్నారు. సిఎం జగన్ ఆ లోపాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇదే ప్రయత్నం 50 ఏళ్ల కిందటే చేసి ఉంటే,ఇవాళ ఎపి పరిస్థితి మరో రకంగా ఉండేదన్నారు.రాష్ట్రంలో సిఎం జగన్ అందిస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలు ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయో జనం కలిగిస్తున్నాయన్నారు. ప్రజా మద్దతు ఉన్నంత వరకు సిఎం జగన్‌కు ఎటువంటి ఢోకా ఉండదన్నారు. ఇ-చిట్స్ వ్యవస్థను గురించి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇ-చిట్స్ విధానం వల్ల చిట్‌ఫండ్ కంపెనీల మోసాలను అరకట్టడమే కాకుకుడా చందాదారులు నష్టపోకూండా సహకరిస్తుం దన్నారు.చిట్‌ఫండ్ కంపెనీలను సమర్దవంతంగా నియంత్రించడంలోను వ్యాపా రంలో పారదర్శతను తీసుకుని రావడంలోను ఈ నూతన విధానం ఎంతగానో దోహదపడుతుందన్నారు. చిట్స్ విషయంలో అనేకమంది సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు దెబ్బతిన్న అంశాన్ని దృష్టిలోపెట్టుకుని సిఎం జగన్ సూచన లకు అనుగుణంగా ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.



## పెరుగుతున్న ఎండ తీవ్రత

### రెంటచింతలలో 49$^0$

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో సోమవారం ఎండలు మంటలు పుట్టిం చాయి.విపరీతమై ఎండవేడిమితో జనం అల్లాడి పోయారు. గ్రీష్మతాపంతో జనం ఇంట బయట ఇబ్బందులు ఎదుర్కొన్నారు.సాధారణ ఉష్ణోగ్రతలను దాటి టెంపరేచర్ ఉండటంతో జనం పల్లె నుంచి నగరాల వరకు ఇళ్లు దాటి బయటకు రాలేదు. నార్మల్ టెంపరేచర్ కన్నా నాలుగు నుంచి ఆరు డిగ్రీల వరకు ఎండల తీవ్రత ఉన్నట్లు వాతావరణ శాస్త్రవేత్తలు తెలిపారు. సూర్యుని ఉగ్రత కారణంగా కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఈ రోజు ఎండలు దడపుట్టించాయి. వాయవ్య భారత్ నుంచి వీస్తున్న వడగాలుల వలన రాష్ట్రంలో ఉష్ణోగ్రతల తీవ్రతలు పెరిగినట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఈ శాఖ ముందుగా హెచ్చ రించినట్లుగానే ఈ రోజు కూడా సగటు ఉష్ణోగ్ర తలు 45శాతం వరకుఉన్నాయి.నేడు రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు ఇంచుమించు 47డిగ్రీల వరకు చేరింది. ప్రకాశం జిల్లా తుర్లుపాడులో అత్యధికంగా 46.05 డిగ్రీలుపైగా ఉష్ణోగ్రత నమోదైంది. కృష్ణా జిల్లాలో ≫2

# లారీ, తూఫాన్ ఢీ



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో, డీఎస్పీలు

## ఏడుగురు దర్మరణం

### చెల్లాచెదురైన మృతదేహాలు

### 8మందికి తీవ్రగాయాలు

### నెత్తురోడిన రహదారి

**కొండాపురం, మే 15, ప్రభాతవార్త:** కొండాపురం మండలంలోని పి.అనంతపురం సమీపంలోని చిత్రావతినది దగ్గర కడప-తాడిపత్రి జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమా దంలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో 8మందికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి.. తాడిపత్రికి చెందిన తుఫాను వాహనంలో రెండు రోజుల క్రిందట తిరుమల దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా సోమవారం తెల్లవారుజామున ఎదురుగా వస్తున్న లారీ ఈ వాహనాన్ని ఢీకొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.

అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణం, కర్ణాటక రాష్ట్రం బళ్లారికి చెందిన బంధువులు కలిసి తిరుమలకు వెళ్లి వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని తిరిగి బయలుదేరారు. మరో 20 నిమిషాల్లో ఇళ్లకు చేరుకుంటామనుకున్నారు. ఇంతలోనే ఎదురుగా వచ్చిన లారీరూపంలో మృత్యువు వీరిని కబళిం చింది. ఈ ప్రమాదంలో తుఫాను డ్రైవరు సుధాకర్‌రెడ్డి (31), బళ్లారికి చెందిన ≫2

## ఒంటరితనం భరించలేనంటూ జైలునుంచే మంత్రి లేఖ

5లో



యువగళం పాదయాత్రలో తల్లిబూట్లకు లేసులు కట్టుతున్న దృశ్యం

# 'చెంచుల నిధులు స్వాహా'

## పాదయాత్రలో నారా, నందమూరి కుటుంబాలు

**నంద్యాల, మే 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అవినీతి, అక్రమార్కులకు నిలయంగా మారి రాక్షస పాలనకు తెరలేపిన సైకో జగన్‌రెడ్డి పాలనకు అంతమయ్యే రోజులు దగ్గరకు వచ్చాయని రోజు కాసులు, పైసలు చుస్తునే ఆ సైకో జగన్‌కు కమ్మటి సుఖమైన నిద్ర వస్తుందని యువగళంలో నారా లోకేష్ గళంవిప్పారు. శ్రీశైలం నియోజకవర్గ పరిధిలోని వెలుగోడు, బండిఆత్మకూరు మండలాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా పూలమాల లతో మంగళహారతులతోస్వాగతం పలుకుతూ వేలాది మంది కార్యకర్తలు లోకేష్ అడుగుజాడల్లో నడిచారు. వరదలావస్తున్న ప్రజలను చూసి లోకేష్ ఉత్సాహంతో అడుగులు వేశారు. యువగళం యాత్ర నేటికి 100 రోజులుపూర్తి కావడంతో మోత్కురు గ్రామంవద్ద పైలాన్ ఏర్పాటు చేశారు. తల్లుల కొడుకు కష్టానికి ఫలితంగా నారా లోకేష్ తన తల్లి నారా భువనేశ్వరీ నందమూరి కుటుంబ సభ్యులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. నడిచే సమయంలో బూట్లకున్న లేసు ఊడిపోవ డంతో తల్లి భువనేశ్వరీ పాదాల చెంతకు చేరి బూట్లకు లేసులు కట్టడడం అక్కడ వున్న ప్రతి ఒక్కరిలో కొడుకంటే ఇలాంటి కొడుకు ఉండాలి అనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. వందరోజులు పూర్తి అయిన సమయంలో కుటుంబానికి ఎంతో మిస్‌అవుతున్నామన్న బాధ లేకుండా ఇదిమరో వందరోజుల బలం చేకూర్చేవిధంగా పాదయాత్రలో నారా నందమూరి కుటుంబ సభ్యులు కలువడం ప్రజల్లో మరింత ఉత్సాహాన్ని, సంతోషాన్ని, ఆనందాన్ని కలుగచేసింది. గిరిపుత్రులతో లోకేష్ సమావేశమై వారి సమస్యల గురించి చర్చించారు. కేంద్రం నుంచి వచ్చిన గిరిపుత్రుల నిధు లను కూడ సైకో జగన్‌రెడ్డి స్వాహా చేశా ≫2

06ATP27_06ATP27.qxd 15-05-2023 PM 11:00 Page 1



## రాష్ట్రాన్ని విధ్వంసకర శక్తులనుండి కాపాడేందుకే పొత్తులు

**- ప్రతిపక్షాల ఐక్యతతో వైసిపి వ్యతిరేక ఓటు చీలనివ్వం**
**- ఓటమి భయంతోనే పవన్ కళ్యాణ్‌పై విమర్శలు**
**- జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధనరెడ్డి**


మాట్లాడుతున్న చిలకం మధుసూధనరెడ్డి

**ధర్మవరం టౌన్, మే 15 ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న విధ్వంసకర శక్తులనుండి కాపాడేందుకే ప్రతిపక్షాలతో పొత్తుల ప్రతిపాదన తెచ్చామని, ఒంటరిగా పోటీచేసేందుకు తమకు సత్తాలేకకాదని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధనరెడ్డి అన్నారు. ప్రతిపక్షాల ఐక్యతతో దుష్ట వైసిపి ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలకుండా చేసేందుకే ఈ పొత్తుల ప్రస్తావన తెచ్చినట్లు తెలిపారు. ప్రతిపక్షాలను ఏకం చేసేందుకు పాటుపడుతున్న తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై లేనిపోని దూషణలను చేస్తున్నారని ఆయన అధికారపార్టీ నాయకులపై విరుచుకపడ్డారు. వైసిపిని ఓడించాలన్న లక్ష్యంతో నే తాము పనిచేస్తున్నట్లు తెలిపారు. అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తమ స్థాయిని కూడా మరచి పవన్‌ను విమర్శించ డం సహేతుకం కాదన్నారు. పవన్ కళ్యాణ్‌ను విమర్శించేందుకు సబ్జెక్ట్‌లేక పాతపాటలే పాడుతున్నారని, అందరూ ఒకేరాగం ఆలపిస్తూ ప్రజల్లో చుల కన అవుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ గెలుస్తారోలేదో మొదట చూసుకోవాలని పెద్దిరెడ్డి అనడం ఆయన నీచ సంస్కృతికి నిదర్శ నమన్నారు. ప్రజల వద్దకు వెళుతున్న వైసిపి ఎంఎల్‌ఏలు, మంత్రులపై ప్రజల ఆగ్రహం గమనించాలని, పెద్దిరెడ్డి సమక్షంలోనే ప్రజలు చెప్పులతో విసరిన సంఘటనలు ఆయనకు అవమానంగా అనిపించలేదా అంటూ చిలకం ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనల నుండి మంత్రులను, ఎంఎల్ఏ లను కాపాడుకోవాలని ఆయన హితవుపలికారు. సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి కాన్వాయ్‌ని ధర్మవరం వద్ద అడ్డుకున్న సంఘటనను ఆయన గుర్తుచేస్తూ ఈసారి పార్టీని కాపాడుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో దుష్ట పాలనను అంతమొందించేందుకు ప్రతిపక్షాల మద్దతును కూడగట్టే పనిలో పవన్ కళ్యాణ్ ఉన్నారన్నారు. ఇది సహించని వైసిపి నాయకులు పవన్‌పై అర్థరహిత విమర్శలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వైసిపిని ఓడిం చేందుకు అవసరమైన రాజకీయ ఎత్తులు, పై ఎత్తులు పవన్‌కు తెలుసన్నా రు. 175 స్థానాలు గెలుస్తామని ఇప్పటివరకూ గొప్పలు చెప్పుకుంటూ వచ్చిన వైసిపి నాయకులు ఇటీవల జరిగిన సభలో 150 స్థానాల్లో గెలుస్తామని చెప్పడంలో వారి పతనం ప్రారంభం అయ్యిందన్న విషయం వారికి తెలిసిపోయిందని ఆయన తెలిపారు. ఈ స్థానాలు చివరకు సింగిల్ డిజిట్‌కు పడిపోతాయని ఆయన జోష్యం చెప్పారు. పవన్‌ను ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. సంయమనం పాటిం చాలని, ఒకసంవత్సరం తరువాత కొత్త ప్రభుత్వం వస్తుందన్నారు. అందరినీ ఆదుకునేందుకు జనసేనప్రభుత్వం ముందుంటుందని, ధర్మవరం నియోజక వర్గ అభివృద్ధికి తాను భాద్యత తీసుకుంటానని ఆయన బరోసా ఇచ్చారు.

## 'స్పందన' కార్యక్రమంపట్ల అధికారుల నిర్లక్ష్యం..!

**- ప్రతివారమూ డుమ్మా కొడుతున్న వివిధ శాఖల అధికారులు**
**- ఉదయం 11.30 గంటల వరకు వెలవెలబోయిన స్పందన కార్యక్రమం**
**- ప్రభుత్వ ఉద్దేశానికి తూట్లు పడుతున్నా స్పందించని జిల్లా అధికారులు**


ఉదయం 11.30 గంటల సమయంలో స్పందనలో కేవలం నలుగురు అధికారులు మాత్రమే ఉన్న దృశ్యం

**ఉరవకొండ మే 15 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'స్పందన' కార్యక్రమంపట్ల అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు మండిపడుతున్నారు. ప్రతి సోమవారం జరిగే కార్యక్రమంలో తమ సమస్యలు చెప్పుకుందా మనుకుంటే అధికారులే ఉండటంలేదని దీంతో వెనుదిరగాల్సి వస్తోందని వాపోతున్నారు. పట్టణంలోని స్థానిక మండల తహాశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి మూడు, నాలుగు శాఖలకు చెందిన అధికారులు మాత్రమే హాజరయ్యారు. ఉదయం 11.30 గంటల సమయంలో స్పందన కార్యక్రమంలో కేవలం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాత్రమే కనిపించగా ఆ తరువాత వ్యవసాయశాఖ ఏడీ పద్మజ, హార్టికల్చర్ అధికారి నెట్టికంఠయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫమిదా కనిపించారు. కొద్దిసేపటికి ఏడీప వెళ్లిపోగా కార్యక్రమం ముగిసేంతవరకు ఇతర ఏ శాఖలకు చెందిన అధికారులు కూడా హాజరుకాకపోవడం విశేషంగా చెప్పాలి. ఉరవకొండలో 18కుపైగా శాఖల ధికారులు ఉండగా స్పందన కార్యక్రమంలో మాత్రం నాలుగైదుశాఖల అధికారులు కూడా లేకపోవడం వచ్చినవారు కూడా కొద్దిసేపు చుట్టపు చూపుగా వచ్చి వెళ్లిపోవడం ప్రతివారం జరిగే తంతుగా మారింది. ఇక్కడి అధికారుల నిర్లక్ష్యంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు పర్యవేక్షిస్తున్నా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

## నష్టపోయిన, ఆత్మహత్య చేసుకున్నరైతు కుటుంబాలను ఆదుకోవాలి

**- ఉరవకొండ తహాశీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం ధర్నా**


తహాశీల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం అనుబంధ రైతు సంఘం

**ఉరవకొండ, మే 15 ప్రభాతవార్త :** గత ఖరీఫ్, ప్రస్తుత రబీ సీజన్‌లలో అధిక వర్షాలు, భారీ గాలులు, వడ గండ్ల వర్షాలవల్ల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ సోమవారం పట్టణంలోని మండల తహాశీల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించింది. కార్యాలయంలోని స్పందన గదివద్ద బైటాయించిన ఆందోళనకారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సంద ర్భంగా పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు ఎ.రంగారెడ్డి తదితరులు మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు పంటల ఆధా రంగా ఎకరాకు 30వేల రూపాయలు పరిహారం చెల్లించాలన్నారు. గడిచిన మార్చి నెలలో వీచిన ఈదురు గాలులు, వడగండ్ల వానలవల్ల వేల హెక్టార్లలో అరటి, మొక్కజొన్న, టమోటా, బత్తాయి. కరివేపాకుపంటలకు నష్టం జరిగిం దని, మేనెలలో మరోసారి కురిసినవర్షాలవల్ల అరటి, చీని, బత్తాయి, తమల పా, మిరపపంటలను రైతులు కోల్పోవాల్సి వచ్చిందన్నారు. సర్వస్వం కోల్పో యి రైతులుదిక్కుతోచనిస్థితిలో ఉన్నారని కోట్లరూపాయల పెట్టుబడులతో పాటు వేల కోట్ల దిగుబడులు కోల్పోయారని వెంటనే స్పందించిన పంటలకు నష్టపరిహారం, బీమా అందించడమే కాకుండా రానున్న సీజన్‌లో పంటల పెట్టుబడికి ఇన్‌పుట్ సబ్సిడీఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులు, చిన్న, సన్నకారు రైతులకు ఆత్మహత్యల నమోదు నిబంధనలు సవరించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఏడీఏపద్మజకు వినతిపత్రంఅందజేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు కె.సిద్దప్ప, బి.మురళి, వి.వీరాంజినేయులు పాల్గొన్నారు.

## వార్త ప్రభావం-పనులు ప్రారంభం

**అగళి, మే 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామాపురం, మధూడి కల్వర్టులు ధ్వంసమైన విషయాన్ని వార్తలో వరుసగా కథనాలు ప్రచురిం చడం ఆర్ అండ్ బి జెఈ స్పందించారు. తెగిన కల్వర్టులను పరిశీలించి రామాపురం కల్వర్టు నిర్మాణానికి 20 లక్షలు, మధూడి కల్వర్టుకి 20 లక్షల ప్రకారం కేటాయించినట్లు జెఈ.జగదీష్ తెలిపారు. ఈ పనులను పరిశీలించి కాంట్రాక్టు జతలో వచ్చి పరిశీలించారు. సత్వరమే పనులను ప్రారంభించి పనులు పూర్తి చేస్తామని జెఈ తెలిపారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు.

## రాక్షసపాలనను సాగనంపడానికే యువగళం పాదయాత్ర

**- మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**


పాదయాత్ర నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నాయకులు, కార్యకర్తలు

**మడకశిర టౌన్, మే 15 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైకాపా సర్కారు రాక్షస పాలనను సాగనంపడానికే తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు యువగళ: పాదయాత్ర చేపట్టారని రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. నారా లోకేస్ పాదయాత్ర చేపట్టి సోమవారంతో వంద రోజులు పూర్తి కావడంతో గుండుమల తిప్పేస్వామి పార్టీ శ్రేణులతో కూడి సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. సంఘీభావ యాత్ర మండల పరిధిలోని మల్లినాయకన పల్లి గ్రామం నుంచి తెలుగు తమ్ముళ్లు చేపట్టారు. తొలుత గ్రామంలో వెలిసిన ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నారాలోకేస్ చేపట్టిన యువగళం యాత్ర నిర్విఘ్నంగా సాగడంతోపాటు నారా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలంటూ 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కుబడి చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పెరుగుతున్న కష్టాలను అలవి కానిగా ఉన్నానయని చెప్పారు. ప్రభుత్వ తుగ్లక్ పాలన మూలానా నూతనంగా పరిశ్రమలు రాక పోగా ఉన్న పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలవైపు పయనిస్తుండడం వైకాపా పాలనకు దర్పణం పడుతోందన్నారు.

## శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

**అగళి, మే 15 ప్రభాతవార్త :** ఈ నెల 17వ తేది బుధవారం ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను మడకశిర, యాదవ కళ్యాణ మండపంలో మడకశిర కేంద్రంగా నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తారని జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి తెలిపారు. ఈ శత జయంతి ఉత్సవాలకు అగళిమండలంనుంచి అత్యధికసంఖ్యలో కార్యకర్తలు, నాయకులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలి రావాలని కోరారు.

## వైసిపి నుంచి తేదేపాలో చేరిక


మాజీ ఎమ్మెల్సీ సమక్షంలో వైకాపాని వీడి తేదేపాలోకి చేరికలు

**మడకశిర టౌన్, మే 15 ప్రభాత వార్త :** మడకశిర రొళ్ల మండల పరిధిలోని కె.బ్యాడిగెర గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సిపి నాయకుడు రమేష్ సోమవారం రాష్ట్ర తేదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తేదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలు వల్ల మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అహర్నిశలు పని చేసి నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసి గెలిపించుకుంటామని ఈ సందర్భంగా పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారితోపాటు మండల కన్వీనర్ దాసిరెడ్డి, మూర్తి , భరత్ వెంకటేష్, అశ్వర్థ, కాలేగౌడ్, ముద్దనాయక్, గురుశాంత్ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

## 17న శతజయంతి ఉత్సవాలకు తరలిరండి


కోంకల్లు డాక్టర్ క్రిష్ణమూర్తి

**అమరాపురం, మే 15, ప్రభాతవార్త:** నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కోంకల్లు క్రిష్ణమూర్తి మండకశిర నందు ఈ నెల 17న జరిగే ఎన్టీఆర్ శతజయంతీ వేడుకలకు మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా 5మండల లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు భారి స్థాయిలో తరలి రావాలని నియోజక వర్గ డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కోంకల్లు క్రిష్ణమూర్తి పిలుపునిచ్చారు. మడకశిర నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి అధ్వర్యంలో యాదవ కళ్యాణ మండపంలో 17వ తేది సాయంత్రం 4 గంటలకు ఎన్టీఆర్ శతజయంతీ ఉత్సవాలు ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా టిడిపి ముఖ్య నేతలు హాజరవుతారని అయన పేర్కొన్నారు.

## లయన్స్‌క్లబ్ సేవాతత్పరత శ్లాఘనీయం

**-గవర్నర్ రామచంద్రప్రకాషరావు**



ఆసుపత్రిలో ఫ్రీజర్‌బాక్స్ అందచేస్తున్న దృశ్యం

**గుత్తి, మే 15 ప్రభాతవార్త :** పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు, సేవా దృక్పథంతో చేపట్టిన కార్యక్రమాలు అభినందనీయమని గ్రేటర్ రాయలసీమ గవర్నర్ రామచంద్ర ప్రకాషరావు పేర్కొన్నారు. సోమవారం క్లబ్ ఆధ్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో ప్రజల సౌకర్యార్థం క్లబ్ డైరెక్టర్ శ్రీనివాసయాదవ్ సమకూర్చిన 60 వేల రూపాయల విలువైన ఫ్రీజర్‌బాక్స్‌ను ఆసుపత్రి వైద్యులు డాక్టర్ యల్లప్పకు అందచేశారు. అదేవిధంగా విరూపాక్షిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో 50 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అదేవిధంగా కర్నూల్‌కు చెందిన శ్రీచక్ర ఆసుపత్రి పర్యవేక్షణలో ప్రజల సౌకర్యార్థం ఉచితంగా కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలు చేయించుకునేందుకు ఉచిత నేత్ర పరీక్షా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా 3వ ఆదివారం శస్త్రచికిత్సలు, వారంలో రెండు రోజుల పాటు నేత్రపరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. చిన్నపట్టణమైన గుత్తిలో లయన్స్‌క్లబ్ నిస్వార్థంగా మానవత్వంతో ఇన్ని కార్యక్రమాలు చేపట్టడం మార్గదర్శకమని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ డాక్టర్ విరూపాక్షిరెడ్డి, డాక్టర్ సురేష్‌బాబు, మక్బుల్‌హుసేన్, జిలాన్‌బాష, చైతన్య, నిర్మలాదేవి, కామేశ్వరరావు, సంబంధమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలు బ్యాంకు వద్ద చోరీ

**-నిందితునికి దేహశుద్ధి చేసిన ప్రజలు**

**గుత్తి, మే 15 ప్రభాతవార్త :** గుత్తి ఆర్ఎస్ పట్టణంలోని యూనియన్ బ్యాంకు వద్ద ఓ జంట వద్ద లక్షల రూపాయల నగదు పట్టపగలే అపహరించిన ఓ ప్రబుద్ధిన్ని ప్రజలు పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులు అప్పగించారు. వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని ఊటకల్లు గ్రామానికి చెందిన లక్ష్మన్న, లక్ష్మిదేవి అనే దంపతులు బ్యాంకులో 2.50 లక్షలను డ్రా చేసుకుని బయటకు రాగనే అక్కడే కాపు కాచిన ముంబాయికి చెందిన ప్రభు అనే ప్రబుద్ధుడు వారి వద్ద నుండి నగదు అపహరించాడు. ఆ దంపతులు కేకలు వేయడంతో ప్రజలు అప్రమత్తమై అతన్ని పట్టుకుని దేహశుద్ధి చేసిన అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చి అతన్ని అప్పగించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నగదును దంపతులకు అందచేసి నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ధర్మవరం క్రీడాకారులు ఎంపిక


బాస్కెట్ బాల్ పోటిలకు ఎంపికైన క్రీడాకారులు

**ధర్మవరం, మే 15, ప్రభాత వార్త:** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో జరిగే ఆరవ యూత్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో జరిగే బాస్కెట్ బాల్‌కు ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు ధర్మవరం పట్టాణానికి చెందిన కిర్మణ్మయి, సల్మా, నిక్య, విజయ్ తరుణ్, మాధవ్ ఎంపిక కావడం జరిగిందని ధర్మవరం బాస్కట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ జయచంద్రరెడ్డి తెలిపారు. మే పదవ తేది అనంతపురం జిల్లాలో ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటిలలో పై విద్యార్థులు ప్రతిభను చూపించి ఎంపిక కావడం జరిగిదన్నారు. అనంతరం శెట్టిపి జయచంద్రారెడ్డి. అసోషియేషన్ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి జయచంద్రారెడ్డి, కార్యదర్శి హిదాత్తుల్లా, కోచ్ సంజయ్ తదితరులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## రేణిమాకులపల్లిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంపై అవగాహన

**-ప్రయోజనాలను వివరించిన హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ**


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, మే 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రేణిమాకులపల్లి గ్రామంలో సోమవారం పి.కౌకుంట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఫ్యామిలీ ఫిజీషియన్ విధాన ంపై అవగాహన కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ బోయ రామాంజినేయులు అధ్యక్షతన పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ అనికేత్, డాక్టర్ చందనల పర్యవేక్షణలో కార్యక్రమం కొనసాగింది. సర్పంచ్ బోయ రామాంజినేయులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతోనే ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని ప్రవేశ పెట్టారని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు ఈ అవకాశాన్ని సది ్వనియోగం చేసుకొని మందులను సకాలంలో వేసుకుంటూ సరైనటువంటి ఆహారాన్ని తీసుకోవాలని ముఖ్యంగా ఉప్పు, కారం తగ్గించిన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. గర్భవతులు, బాలింతలు అదనపు ఆహారం తీసుకోవాలని సూచించారు. లింగ వివక్షపై అవగాహన కల్పించిన ఆయన ఆడ, మగ ఇద్దరు సమానమేనని భ్రూణ హత్యలను పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్లు చౌడప్ప, నాగరత్నమ్మ, ఆరోగ్య సహాయకుడు ప్రసాదరావు, ఏఎన్ఎం నాగమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివరామిరెడ్డి కాలనీలో విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

**- విద్యుత్‌శాఖ ఏఈ గురుమూర్తికు విన్నవించిన వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున**


ఏఈ గురుమూర్తికు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, మే 15 ప్రభాతవార్త :** పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో అపరిష్కృతంగా ఉన్న వివిధ విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని మేజర్ గ్రామ పంచాయతీ 15వ వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున విద్యుత్ శాఖ మండల ఏఈ గురుమూర్తికు విన్నవించారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఏఈను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. వశికేరి మల్లికార్జున మాట్లాడుతూ కాలనీలో ఇళ్లకు మీటర్లు ఉన్నా కరెంటు స్తంభాలు లేవని కాలనీ వాసులే కట్టెలను నాటుకొని వాటి మీద కరెంటు తీగలను వేసుకొని కరెంటు పొందుతున్నారన్నారు. ప్రధాన విద్యుత్ తీగలు సైతం కిందకు వ్రేలాడుతున్నాయని దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు ప్రధాన తీగలకు చెందిన స్తంభాలు ఒరిగిపోయి విద్యుత్ తీగలు వ్రేలాడుతున్నాయని ఈ సీజన్‌లో కురిసే వర్షాలకు అవి కూలిపోయి ప్రమాదం జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయని ఆలస్యం చేయకుండా సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని వశికేరి మల్లికార్జున కోరారు.

## ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

**- తేదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్**


మాట్లాడుతున్న తేదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్

**గుడిబండ, మే 15 ప్రభాతవార్త :** మడకశిర పట్టణంలోని యాదవ కళ్యాణ మండపం ఆవరణంలో ఈ నెల 17వ తేది నిర్వహించే ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తేదేపా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మడకశిర ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించబడుతున్నాయని, కావున మడకశిర నియోజకవర్గంలోని నందమూరి అభిమానులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే తెలుగుదేశం పారీట కుటుంబ సభ్యులంతా పసుపు చొక్కా కండువా ధరించి కార్యక్రమానికి హాజరవ్వాలని తెలిపారు.

## డిసిఇబి కార్యాలయం ప్రారంభం


డిసిఇబి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డిఇఓ మీనాక్షి

**కొత్తచెరువు, మే 15, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొత్తచెరువులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జిల్లా సాధారణ పరీక్ష మండలి కార్యాలయం(డిసిఇబి)ను జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి సోమవారం రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, శ్రీసత్యసాయి జిల్లాలో కామన్ ఎగ్జామ్ బోర్డు ఏర్పాటు కావడం చాలా సంతోషమని, జిల్లాలోని అన్ని పాఠశాలలకు డిసిఇబి ద్వారానే రికార్డ్ షీట్స్, టిసి పుస్తకాలు అందించాలని జనరల్ సెక్రెటరీ ఎస్.భాస్కర్ రెడ్డి ఆదేశించారు. ఇందుకు ప్రతి ఒక్కతూ తమ వంతు సహాకారం అందించాలని ఆమె కోరారు. వచ్చే 2023-24 విద్యాసంవత్సరం నుండి జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు పనిచేస్తుందని, ఇప్పటికే మొదటి విడత డిసిఇబి బోర్డ్ సమావేశం నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో 12 మంది కమిటీ మెంబర్లను, డిఇఓ యు.మీనాక్షి, డిసిఇబి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డిలతో పాటు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ లాజర్, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నకృష్ణారెడ్డి, డిసిఇబి జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు, హెచ్‌ఎంలు రియాజ్‌అహ్మద్, దివాకర్ రెడ్డి, ఎపిఓ ప్రకాష్ రెడ్డి, ఎండిఎం ఇన్‌చార్జ్ లోక్‌నాథ్ రెడ్డి, ఉఆపధ్యాయులు ధనుంజయరాజు, శ్రీనివాస్ రెడ్డి డిఇఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాడిమర్రిలో అగ్నిప్రమాదం.. కూల్‌డ్రింక్ షాపు దగ్ధం


దగ్దం అవుతున్న కూల్‌డ్రింక్ షాపు


దగ్గమైన ఫ్రిజ్

**తాడిమర్రి, మే 15 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తాడిమర్రిలో బస్టాండ్ వద్దగల అల్లాబకాస్ కూల్ డ్రింక్ షాపు సోమవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో జరిగిన అగ్ని ప్రమాదంలో కూల్‌డ్రింక్ షాపు, టీ హోటల్‌లు పూర్తిగా దగ్దమయ్యాయి. అకస్మాత్తుగా మంటలు చెలరేగి కూల్‌డ్రింక్‌షాపులో ఉన్న కూల్‌డ్రింక్స్, సోడా మిషన్, రెండు ఫ్రిజ్‌లు కాలిపోయాయి. పక్కనేగల టీ హోటల్ సైతం ప్రమాదానికి గురైంది. హోటల్‌లో ఉన్న సామాగ్రి, ద్విచక్ర వాహనం ప్రమాదంలో కాలి బూడిద అయ్యాయి. ధర్మవరం నుంచి ఫైర్ ఇంజిన్ వచ్చి మంటలు ఆర్పి ప్రమాదానికి గల కారణాలను ఆరాతీశారు. ప్రమాదంలో టీ హోటల్‌కు దాదాపు 1.50 లక్షలు కూల్‌డ్రింక్ షాపుకు 3 లక్షలు నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. రాజస్థాన్ నుంచి బ్రతుకు తెరువుకై తాడిమర్రికి వచ్చి బస్టాండ్‌లో టీ హోటల్ పెట్టుకుని జీవనం సాగిస్తున్న రామ్ అనే వ్యక్తికి నష్టం వాటిల్లడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యారు. కుటుంబ మంతా హోటల్‌పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అలాగే కూల్‌డ్రింక్‌షాపు అల్లా బకాష్ కూడా పేద వారు కావడంతో అప్పులతో షాపు నిర్వహిస్తున్నట్ల తెలిపరాఉ. ప్రమాదం జరగడంతో లక్షలాది రూపాయలు నష్టం జరిగి రోడ్డున పడ్డామని ఇరువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చొరవ తీసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పరిహారం అందేలా చూడాలని గ్రామస్తులు బాధితుల తరుపున కోరారు.

## మూర్చ వ్యాధితో గొర్రెలు మృతి

**తాడిమర్రి, మే 15 ప్రభాతవార్త :** మండలంలోని చిల్లవాండ్లపల్లి గ్రామానికి చెందిన ఓంకారేశ్వరరెడ్డికి చెందిన 28 గొర్రెలు మూర్చ వ్యాధితో మరణించాయి. గతరెండు రోజులుగా అనారోగ్యానికి గురైన గొర్రెలు శనివారం 12 గొర్రెలు, సోమవారం 12 గొర్రెలు మూర్చ వ్యాధితో చనిపోయినట్లు తెలిపారు. ఆరోగ్య మిత్ర సభ్యులు గొర్రెలకు వైద్య సేవలు అందిస్తున్నారు.

## పట్టుపరిశ్రమ శాఖ పోస్టర్లను ప్రదర్శించండి

**- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు**


పోస్టర్లను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్, అధికారులు దృశ్యం

**పుట్టపర్తిరూరల్, మే 15, ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో పట్టు పరిశ్రమ శాఖ ద్వారా నిర్వహించబడుగున్న అన్ని రకాల యాక్టివిటిలకు సంబంధించిన పోస్టర్ల ప్రదర్శించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో పటుట పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వివిధ పథకాలు, యాక్టివిటిలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని రైతుభరోసా కేంద్రాల్లో అధిక దిగుబడి, ఆదాయాన్ని పొందేందుకు మల్బరీ తోటల్లో పాటించాల్సిన సూచనలు, ఇతర పథకాలకు సంబంధించిన 5 రకాల పోస్టర్లను ప్రదర్శించడం ద్వారా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, పట్టు పరి శ్రమల శాఖ జెడి పద్మమ్మ, ఆర్డిఓ భాగ్యరేఖ, సిపిఓ విజయ్‌కుమార్, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, ఫిషరీస్ ఎడి చంద్రశేఖర్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ ఎడి శుభదాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిశ్చేస్టుల పట్ల మానవత్వం చూపిన ఎస్‌పి


వికలాంగుల వద్ద సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎస్‌పి

**పుట్టపర్తి, మే 15, ప్రభాతవార్త :** వృద్ధులు, వికలాంగులు, నడవలేని నిశ్చేస్టుల పట్ల శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి మాధవ రెడ్డి మానవత్వం ప్రదర్శించారు. శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి కార్యాలయం నందు స్పందన కార్యక్రమంలో జిల్లానలువూలల నుండి విచ్చేసి ప్రజలతో 54 ఫిర్యాదులను ఎస్‌పి స్వీకరించారు. ప్రజలు స్వేచ్ఛగా ఎస్‌పి ఎదుట తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ క్రమంలో వృద్ధులు, వికాలంగులు, నడవలేని నిశ్చేస్టుల వద్దకు ఎస్‌పి స్వయంగా వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మానవత్వంతో ఆపన్నుల పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని అవ్వ, తాత, అక్క, అన్న అంటూ సంబోధిస్తూ వారి వారి సమస్యలను ఎస్‌పి అడిగి తెలుసుకున్నారు. మీకు న్యాయం చేసేందుకు పోలీసులం మేమున్నాం అంటూ బాధితులకు అభయమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ అధికారులతో మాట్లాడుతూ, స్పందన ద్వారా వచ్చిన ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, ఉద్యోగ మోసాలు, భూమి వివాదాలు, రస్తావివాదాలు, ఆర్థిక నేరాలు, సైబర్ నేరాలు, వంటి పలు సమస్యలను వారికి విన్నవించారు. న్యాయస్థానాల్లో ఉన్న విషయాలపట్ల కోర్టు ఆదేశాలకు అనుగుణంగా అధికారులు వ్యవహరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్‌బిసిఐ రవీంద్రారెడ్డి, అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం :** గత మార్చి నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎఆర్ కానిస్టేబుల్ ఆర్.మల్లికార్జున(ఎపిఆర్‌సి-2081) కుటుబానికిజిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. ఇందులో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్‌పి ఛాంబర్ నాందు కానిస్టేబుల్ సతిమణి ఆర్.అశ్వినికి విడో ఫండ్ క్రింద రూ.50,000, ఇన్సిడెంటల్ చార్జెస్ క్రింద రూ.25,000ల చెక్కులను అందజేశారు. అలాగే వారి కుటుంబానికి అందవలసిన ఇతర ఆర్థిక సహాయాన్ని కూడా వీలైనంత త్వరగా వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమలో ఎఆర్‌డిఎస్‌పి జడ్.విజయ్‌కుమార్, ఎఓ సుజాత, ఎఆర్ అడ్మిన్ ఆర్‌ఐ టైటాస్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ పాలనకు చరమగీతం పాడాలి

## - వైసీపీ రాక్షస పాలనతో విసిగి పోయిన జనం - టీడీపీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డె వెంకట్

నల్లమాడ మే 15 ప్రభాతవార్త,

తెలుగుదేశం పార్టీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందని, ప్రస్తుత వైకాపా పాలనలో రాష్ట ంలో ప్రజా వ్యతిరేక విధాల ాలను అవలంభిస్తోందని, వైకాపా పాలనకు రానున్న సార్వత్రిక ఎన్నికలో చరమగీతం పాడాలని టీడీపీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డె వెంకట్ పేర్కొన్నారు. మండల పరిధిలోని చెరువాండ్లపల్లి వడ్డెర సం ఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వంలో వడ్డెర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి సమస్యలు ఇంటింటికి తిరిగి వారి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వడ్డె వెంకట్ మాట్లా డుతూ జగన్‌మోహార్‌రెడ్డి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని, దీంతో రాష్ట్రంలో సామాన్య ప్రజలు జీవన విధానం అస్త వ్యస్తంగా మారిందన్నారు. వైకాపా పాలనలో భవన నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారని, గ్రామాల్లో ఇసుకను లేకుండ చేయడంతో సిమెంట్, స్టీల్ ఆమాంతం ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తున్నారన్నారు. దీంతో భవన నిర్మాణ కార్మికుల ఉపాధి లేక వీధిన పడ్డారని ధ్వజమెత్తారు. వైకాపా పాలన అంతం కావాంటే ప్రజల్లో చైతన్యం, తిరుగుబాటు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌మో హన్‌రె డ్డి అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడుపుతారని అందరూ అనుకుంటే అందుకు భిన్నంగా ఈ మూడున్నరేళ్ళలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి ఈ రాష్ట్రాన్ని నెట్టాడన్నారు. వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు పూర్తిగా విసిగి పోయా రని 2024 ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయ మన్నారు.



వడ్డె వెంకట్‌ను సన్మానిస్తున్న దృశ్యం

చంద్ర బాబునాయుడు ముఖ్య మంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని ప్రజలు కోరుకుంటున్నట్లు వడ్డె వెంకట్ పేర్కొన్నారు. వైసీపీ ప్రభు త్వంలో ప్రజలపై దౌర్జన్యాలు, అక్రమాలు, భూ దందాలు పెరిగిపోయి ప్రజలు భయభ్రాం తులకు గురవ ుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలకు స్వస్తి పలకకపోతే టీడీపీ చూస్తూ ఊరుకునేది లేదని, తీవ్ర పరిణామాలు తప్పవని పాలకులకు హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబునా యుడును ముఖ్యమంత్రిని రాష్ట్రాన్ని కాపాడు కోవాల్సి న బాధ్యత మన అంద రిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపు ప్రసాద్,సూర్య నారాయణ, చంద్రాయు డు,విశ్వనాథ్, వెంకట్, చిన్నప్ప, వెంకటరాముడు, ఐటీడీపీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముంకముతక మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

### ముదిగుబ్బ మండలంలో పరిటాల శ్రీరామ్ సడిగాలి పర్యటన

ముదిగుబ్బ, మే 15 ప్రభాతవార్త

ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్, రాష్ట్ర అధికారప్రతినిధి పరిటాల శ్రీరామ్ సోమవారం ముదిగుబ్బ మండల ంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్‌కు నాయకులు, కార్యకర్తలు ఘనస్వా గతం పలికారు. గ్రామాల్లో పరిటాల శ్రీరామ్ పర్యటనతో కొత్త ఉత్సా హం సంతరిం చుకుంది. కార్యకర్తలు రెట్టింపు ఉత్సా హంతో పరిటాల శ్రీరామ్ వెంబడి పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని దొరిగిళ్లు, నక్కలపల్లి, కొండవండ్లపల్లి గ్రామాల్లో పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి అందరిని ఆప్యా యంగా పలకరించారు. శ్రీరామ్ రాకకోసం గ్రామాల్లో మహిళలు పెద్దఎత్తున నిరీక్షించారు. పరిటాల సునీతమ్మ బిడ్డ అంటూ ఆప్యాయంగా పలుకరిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న అవినీతి అక్రమాలను ఎండగడుతూ పర్యటన సాగించారు. లోకేష్ వంద రోజుల పాదయాత్రకు సంఘీభావంగా గ్రామాల్లో పాదయాత్ర చేస్తూ ప్రజలతో మమేకమై వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని ప్రజలు పడుతున ్న కష్టాలు తీరుతాయని రైతులకు భరోసా కల్పించారు. ఈ వైసిపి దుర్మార్గపు ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించే సమయం దగ్గరపడిందన్నారు. ప్రతి కార్యకర్త రెట్టింపు ఉత్సా హంతో రాబో యే ఎన్నికల్లో అధికారపార్టీకి ఎదురుపడి తిరగబడాలని కార్యకర్తలకు నేనున్నా నంటూ ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



గ్రామాల్లో పర్యటిస్తున్న పరిటాల శ్రీరామ్

### కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడుగా రామచంద్ర - మండల ప్రధాన కార్యదర్శిగా హరిక్రిష్ణ

ఓబుళదేవరచెరువు, మే 15, ప్రభాతవార్త : భారతీ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి ఆకుతోట రామ చంద్ర, మండల ప్రధాన కార్యదర్శిగా ఆర్‌ఎంపి డాక్టర్ హరిక్రిష్ణలను బిజెపి అధిష్టానం ఎంపిక చేసినట్లు తెలిపారు. సోమవారం స్థానిక బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ అధిష్టానం తమపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చినందుకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తామన్నారు. తమ ఎంపికకు సహకరించి సత్యసాయి జిల్లా అధ్యక్షుడు వజ్ర భాస్కర్‌రెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షుడు మేకల వెంకటరణ, ఇతర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.





రామచంద్ర, హరిక్రిష్ణ

### బాధిత కుటుంబానికి జనసేన నాయకులు ఆర్థిక సహాయం

తనకల్లు, మే 15, ప్రభాతవార్త:

తనకల్లు మండల కేంద్రంలోని ఇందిరానగర్‌కు చెందిన నరసింహు లు గుండెపోటుతో మరణించిన విష యం తెలుసుకున్న కొక్కంటి క్రాస్ జనసేన పార్టీ యువనాయ కులు బాధిత కుటుంబానికి సోమ వారం ఆర్థిక సహాయం అంద జేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కెవి రమణ, లాయర్ కోట్టు కుమార్‌లు మాట్లాడుతూ గుండెపోటుతో మృతి చెందిన నరసింహులు కుటు ంబానికి ప్రభుత్వం వెంటనే ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. అదేవిధంగా గుండె జబ్బుతో మరణిస్తున్న వారి సంఖ్య అధికంగా ఉన్నందువల్ల కదిరి ప్రభుత్వం ఆసుపత్రి నందు గుండెకు సంబంధించిన విభాగాన్ని ఏర్పాటు చేసి డాక్టర్స్ వెంటనే నియమించి ప్రాణాలను కాపాడాలని వారు కోరారు. కదిరి నియోజకవర్గంలో ఏ ఒక్కరికి గుండె జబ్బు వచ్చినా వారిని అనంతపురం, తిరుపతి, బెంగళూరు ఆసుపత్రులకు వెళ్ళవలసివస్తోందని, కొన్ని సమ యాలలో మార్గం మధ్యంలో మృతి చెందిన సంఘటనలు కూడా చాలానే ఉన్నాయన్నారు. కావున కదిరి ప్రభుత్వ ఆసుపత్రి నందు గుండెకు సంబం ధించిన విభాగాన్ని, డాక్టర్లు త్వరితగతిన ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల కెవి. రమణ, లాయర్ కొట్టుకుమార్, ఎలక్ట్రికల్ షాప్ రమేష్, జెసిబి కిషోర్, అనీల్, శ్రీనివాసులురెడ్డి, నవీన్, మస్తాన్, లక్ష్మన ్న తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న జనసేన పార్టీ యువ నాయకులు

## యువగళం సంఘీబావ యాత్రకు భారీ తరలిన తెలుగు తమ్ముళ్లు

### - అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఓబుళదేవరచెరువు, మే 15, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాద యాత్ర సోమవారానికి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా సంఘీబావ యా త్రకు ఓడీచెరువు మండలం నుంచి తెలుగు తమ్ముళ్లు భారీగా తరలివెళ ్లారు. బుక్కపట్నం, కొత్తచెం ువు, పుట్టపర్తి మండలాల్లో మాజీ మ ంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్య ంలో యువగళం సంఘీబావ పాదయాత్ర సాగింది. ఈ పాదయాత్రకు మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లి పాదయాత్రలో పాలుపంచుకున్నారు. మండల కేంద్రంలో మండల మైనార్టీ అధ్యక్షుడు షాను, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు మండోజీ ఆరీఫ్ ఖాన్‌ల ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామి ఆలయంలో యువగళం పాదయాత్ర దిగ్విజయంగా సాగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పాదయాత్రలో పల్లె వెంట అడ గులు వేస్తున్న తెలుగు తమ్ముళ్లు

### అడ్మిషన్ డ్రైవ్ చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాల బృందం

అమడగూరు,

మే 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బృందం సోమ వారం అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ప్రభాకర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామాల్లోని విద్యార్థుల తల్లిదండ్రు లతో మాట్లాడుతూ ప్రభుత్వ కళాశా లలో అడ్మిషన్లు జరుగుతున్నాయని తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని కోరారు. విద్యార్థులకు అందిస్తున్న పథకాలను వివరిస్తూ విద్యాబోధనను క్లుప్తంగా వివరిస్తూ అనవసరంగా అర్బాటాలకు పోతూ తమ పిల్లలను ప్రైవేటు కళాశాలల్లో చేర్పిస్తూ లక్షల రూపాయల ఫీజులు చెల్లిస్తూ కుటుంబ పోషణ జరగక ఎంతో మంది తల్లిదండ్రులు రోడ్డున పడ్డారని చదువుకున్న విద్యార్థులు బాగా చదవాలన్న కోరితో ఏ ప్రభుత్వ కళాశాలలోనైనా వారి తెలివితో టెక్నికల్‌తో వారి చదువు మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి విజయం సాధించగలరని కళాశాల బృందం విద్యార్థినీ విద్యార్థులకు తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శాన్‌వాజ్, ఇందాదుల్లా, సూర్యప్రకాష్, జయరాంనాయక్, సాదిక్‌బాష, కళాశాల బృందం పాల్గొన్నారు.



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న దృశ్యం

### అమడగూరు మండల వాల్మీకి సంఘం అధ్యక్షునిగా మధ్య కేశవ ఎంపిక




ఎంపిక చేస్తున్న దృశ్యం

అమడగూరు, మే 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వ రిదేవి దేవాలయంలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం అధ్వర్యంలో శ్రీసత్యసాయి జిల్లా ప్రధాన కార్య దర్శి మల్లికార్జున, అధ్యక్షులు బూదిలి ఆంజనేయులు ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు మధ్య కేశవ పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంఘంలోను ప్రతి ఒక్కరు మంచికి మారుపేరుకి కలిసిమెలిసి పనిచేయాలని కుల సంఘాలు అంటే రాజకీయాలు కాదని కులాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కష్టప డాలని నీకు నాకు అనే తేడా వుండకూడదని అందరూ సమానంగా భావించి అభివృద్ధి బాటలో నడవాలని సంఘం వారిని ఆయన కోరారు. మండల అధ్యక్షునిగా మధ్య కేశవ, కన్వీనర్ నీరిగట్టి రవిశంకర్, జనరల్ సెక్రటరీగా దేశముగారి గణేష్, జయచంద్ర, సెక్రటరీగా మద్దె నరేష్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలు సమయపాలన పాటించాలి

ఓబుళదేవరచెరువు, మే 15, ప్రభాతవార్త : అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించి కేంద్రాల నిర్వహణ చేపట్టాలని ఎంపిడిఓ పోలప్ప అంగన్‌వాడీ కార్యకర్తలను ఆదేశించారు. మండలంలోని వడ్డివారిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం సూపర్‌వైజర్ జయమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ పోలప్ప మాట్లాడుతూ స్టాక్ రిజిష్టర్ ప్రకారం కేంద్రంలో ఫుడ్ ఉండాలన్నారు. బాలింతలు, చిన్నారులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పోషాకాహార లోపం తలెత్తకుండా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టి కాహారాన్ని లబ్ధిదారులకు సక్రమంగా అందచేయాలన్నారు. చిన్నారుల్లో శ్యా మ్, మ్యామ్ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ప్రీ స్కూల్ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా ఉండాలన్నారు. కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం వంటలను రుచికరంగా వండి వడ్డించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలిజ విద్యార్థులకు పురస్కారాలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 15 ప్రభాతవార్త

రాయలసీమ బలిజ బలిజ మహాసంఘం ఆధ్వర్యంలో ఈ ఏడాది నిర్వహించిన 10వ తరగతి పరీక్షల ఫలితాల్లో 550 మార్కులు పైగా సాధిం చిన బలిజ విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందచేస్తామని రాయలసీమ బలిజ మహాసంఘం అధ్యక్షులు పాములాయి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం ఉమ్మడి జిల్లాకు చెందిన 550 మార్కుల ు పైగా విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలకు అర్హులన్నారు. ప్రతిభా పురస్కా రాలకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పాఠశాల అందించే టిసి లేదా కుల దృవీకరణ పత్రము, ఆధార్‌కార్డు, మార్కులు జాబితాతో పాటు రెండు పాస్‌ఫోటోలు సంఘం కార్యాలయంలో నేరుగా లేదా పోస్టు ద్వారా అందచే యాలన్నారు. మరిన్ని వివరాలకు వెంకటేష్ 9989375456, వెంకటరాముడు 9000022777, విజయభాస్కర్ 9247792567, కోనేటి సాయిప్రసాద్ 9490180177, నాగేంద్రప్రసాద్ 9440440969కు సంప్రదించాలని ఆయన సూచించారు.

## గ్రౌండ్ స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడండి



తహాశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

గార్లదిన్నె, మే 15 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఇండోర్ స్టేడియంకి కేటాయించినటువంటి స్థలాన్ని చుట్టపక్కల ఉన్నటువంటి కొందరు వ్యక్తులు ఇండోర్ స్టేడియం కేటాయించినటువంటి స్థలానికి హద్దులు ఏర్పాటు చేసి స్థలాన్ని కబ్జాకు గురికాకుండా కాపాడాలని ఆయన తహాశీల్దారుకు తెలియజేశారు. అందుకు తహాశీల్దారు సానుకూలంగా స్పందించి త్వరలోనే ఇండోర్ స్టేడియం స్థలాన్ని హద్దులు ఏర్పాటు చేసి కబ్జాకు గురి కాకుండా చేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు.

# ప్రజల వద్దకు ప్రభుత్వ కార్యక్రమాలు - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, మే 15 ప్రభాతవార్త

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు మరియు కార్యకలాపాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అధికారులకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో మండల స్పెషల్ ఆఫీసర్లు, మండల అధికారులతో ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అంశాలు, ఉపాధి హామి పనులు, గ్రామ, వార్డు సచివాలయాల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 12 వేల ఎకరాల చుక్కలు భూములను నిషేధిత జాబితా నుండి తొలగించడం అభినందనీయమన్నారు. జాతీయ రహదారులు, పరిశ్రమల ఏర్పాటు, 90 రోజుల్లో ఇళ్ల పట్టాలు పంపిణీ వంటి కార్యక్రమాల కోసం భూసేకరణ కార్యక్రమం వేగవంతం చేయాలని ఆర్డీఓలను ఆదేశించారు. ఎంఐజి లేఅవుట్లకు సంబంధించి ప్రతిపాదనలు వెంటనే పంపించాలన్నారు. జిల్లా విభజన తరువాత జిల్లాలో పరిశ్రమల అవసరం పెరిగిందని, పారిశ్రామిక అభివృద్ధి కోసం ఏపిఐఐసికి తగినంత స్థలం అందించాలన్నారు. ఇప్పటికే ఆమోదించిన జగనన్న హౌసింగ్ లేఅవుట్లలో నూతన లబ్దిదారులకు ఇళ్ల పట్టా ఇచ్చే కార్యక్రమం చేపట్టాలన్నారు. నీటి ప్రాజెక్టుల కోసం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి పనులు సమస్యలు లేకుండా పూర్తి చేయాలన్నారు. న్యాయ సమస్యలు ఎదురైనప్పుడు త్వరితగతిన కౌంటర్లు వేస్తూ కేసులు కొలిక్కి వచ్చేలా చూడాలన్నారు. రీ సర్వే త్వరితగతిన పూర్తి చేసి సర్వే రాళ్లు పాతాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలు ఎట్టి పరిస్థితుల్లోను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగుల బయోమెట్రిక్, అటెండెన్స్ శాతం మెరుగు పరచాలన్నారు. ఎస్‌డిజి సర్వే యాప్ అప్‌డేట్లపై సిబ్బందికి ఎప్పట ికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. మహిళా సాధికార కార క్రమాలు బాల్య వివాహాలు టీనేజి ప్రెగ్నెన్సీలు వంటి సామాజిక దురాచారాలపై చైతన ్యం కలిగించేలా వుండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయి ంట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్, డిఆర్ఓ గాయత్రిదేవి, జెడ్‌పి సిఇఓ భాస్కర్‌రెడ్డి, సిపిఓ ప్రేమ్‌చంద్, డిఇఓ సాయిరాం, పంచాయతీరాజ్ ఎస్ఇ భాగ్యరాజ్, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఆర్డీఓలు, తహాశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

## యువగళం పాదయాత్రకు సంఘీభావయాత్ర - భారీగా తరలివచ్చిన తెలుగుతమ్ముళ్లు

నార్పల రూరల్, మే 15 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సంద ర్భంగా ఈ పాదయాత్రకు సంఘీ భావంగా నార్పల మండలం బి.ప ప్పూరు గ్రామం నుండి గంగనపల్లి మీదుగా గూగూడు వరకు పాదయాత్ర చేశారు. ఈ కార ్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గం పరిశీ లకులు ముక్తియార్ హాజరయ్యారు. శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాదయా త్రలో పాల్గొన్నారు. దాదాపు 12 కిలోమీటర్లు పాదయాత్ర చేసి గూగూడు గ్రామంలోని జంట ఆలయాలు శ్రీకుళ్లాయిస్వామి, శ్రీఆంజ నేయస్వామిలకు ప్రత్యేక పూజలు గావించారు. మిగిలిన 300 రోజులు దిగ్విజయంగా నారా లోకేష్ పాద యాత్ర ముందుకు సాగాలని కోరుకున్నారు. ద్విసభ్య కమిటీ సభ్యులు మాట్లాడుతూ లోకేష్ యువగళం పాదయాత్రకు ఎన్నో అడ్డంకులు సృష్టించినా లోకేష్ పాదయాత్ర కొనసాగిస్తున్నారన్నారు. జిఓ నెంబర్-1 పేరుతో బ్రిటీష్ చట్టాలను వెలికి తీసి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి అక్రమ కేసులు బనాయించినా ప్రజల ఆశీర్వాదంతో దిగ్విజయంగా కర్నూల్ జిల్లా శ్రీశైలం నియోజకవర్గంలో యువగళం 100 రోజులు పూర్తి చేసుకోవడం సంతోషం ఇస్తోందన్నారు. ఎన్ని కుట్రలు చేసినా కుతంత్రాలు చేసినా 2024 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అత్యధిక స్థానాల్లో గెలిచి చంద్రబాబ ునాయుడు తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార ్యక్రమంలో జిల్లా నాయకులు ఆలం వెంకటనరసా ానాయుడు, మాజీ జెడ్‌పిటిసి రావ లింగారెడ్డి, విశాలాక్షి, జిల్లా అధికారప్రతినిధి పర్వతనేని శ్రీధర్‌బాబు, బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి నాగరాజు, తెలుగుయువత రాష్ట్ర అధికారప్రతినిధి దండు శ్రీనివాసులు, జిల్లా అధికారప్రతినిధి దేగల కృష్ణమూర్తి, జిల్లా నాయకులు ఆలం వెంకటరమణ, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర ్శన్‌నాయుడు, ఆలం నాగార్జుననా యుడు, రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి వెంక టేశ్వరనాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పిట్టు రంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రినాగప్ప, అశోక్, రామాంజినేయులు, క్లస్టర్ ఇన్‌చార్జులు పిఎల్ లక్ష్మినా రాయణ, కుళ్లాయప్ప, యూనిట్ ఇన్‌చార్జులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పాదయాత్ర చేపడుతున్న టిడిపి నాయకులు

# 100 రోజుల లోకేస్ యువగళం పాదయాత్ర.. వైసీపీని 100 అడుగులలోతుకు తొక్కేసింది

### -ఎగతాళి చేసిన నోళ్లు.. ఇప్పుడు మూసుకున్నాయి - ఆయనకు వస్తున్న ప్రభంజనాన్ని చూసి ఓర్వలేక కుట్రలు, అడ్డంకులు - ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. లోకేష్ యాత్ర ఆగదు.. వైసీపీ పతనం తప్పదు - వంద రోజుల సంఘీభావ యాత్రలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు - మండుటెండను సైతం లెక్క చేయకుండా సాగిన సంఘీభావ పాదయాత్ర









సంఘీభావ పాదయాత్ర నిర్వహిస్తున్న దృశ్యాలు

రాప్తాడు, మే 15 ప్రభాతవార్త

నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారంటేనే ఎగతాలి చేసిన వాళ్లే.. ఇప్పుడు ఆశ్చర్యంతో మూసుకున్నాయని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. నారా లోకేస్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజుల మైలురాయిని చేరుకున్న నేపథ్యంలో.. రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం రూరల్ మండలంలో సంఘీభావ పాదయాత్ర భారీ జన సందోహం మధ్య సాగింది. మండుటెండను సైతం లెక్క చేయకుండా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అయితే పోలీసులు ఎప్పటిలానే యాత్ర ప్రారంభం కాక మునుపే అడ్డంకులు సృష్టించారు. మైక్ వాహనాన్ని రూరల్ పోలీసులు సీజ్ చేశారు. అంతే కాకుండా అక్కడున్న టీడీపీ నాయకులను ఓ పోలీస్ అధికారి బూతులు తిట్టారు. మాజీ మంత్రి పరిటాల సునీత అక్కడికి చేరుకోగానే అంతా సద్దుమనిగింది. ముందుగా సజ్జలకాల్వ వద్ద ఆంజినేయస్వామి ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేశారు. లోకేష్ పాదయాత్ర వంద రోజులు పూర్తైన సందర్భంగా వంద కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం మసీదులో లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ.. చెక్కర చదివించారు. అక్కడి నుంచి వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, జనం మధ్య యాత్ర ప్రారంభమైంది. ఉదయం 9:30 గంటల నుంచి భగభగమనే ఎండలు ఉన్నా ఎక్కడా జనం తగ్గలేదు. కురుగుంట అక్కంపల్లి ఎన్‌ఆర్ కాలనీ కక్కలపల్లి కాలనీ పాపంపేటలోని రాములవారి దేవస్థానం వరకు 8 కిలోమీటర్లు పాదయాత్ర మూడున్నర గంటలపాటు సాగింది. చివరగా రాములవారి దేవాలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. లోకేష్ 400 రోజుల పాదయాత్ర చేస్తున్నారంటే అంతా ముందు ఎగతాళి చేశారని, కానీ ఈ జన ప్రభంజనాన్ని చూసి ఓర్వలేక కుట్రలు చేస్తున్నారన్నారు. చిత్తూరు జిల్లాలో పాదయాత్ర ప్రారంభమైన రోజు నుంచి ఏదో విధంగా యాత్రను అడ్డుకోవాలని చూశారన్నారు.

మైకులు లాక్కున్నా.. స్టూల్ లాక్కున్నా.. వాహనాలను అడ్డుకున్నా..లోకేష్ అడుగులు ముందుకే పడ్డాయన్నారు. ఆయన పాదయాత్ర అనంతురం జిల్లాకు చేరుకునే సమయానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ ప్రభంజనం సృష్టించిందన్నారు. అప్పటికే యువతలో ఈ పాదయాత్ర ఎంత ముద్ర వేసిందో అందరికీ అర్థమైందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అరాచకపాలనను క్షేత్రస్థాయిలో ఎండగట్టి, ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం విజయవంతం సాధించిందని ఆమె వ్యాఖ్యానించారు. రోజురోజుకు యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి వస్తున్న స్పందన.. అధఙకార పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తోందన్నారు. పాదయాత్రలో వైసీపీ ఎమ్మెల్యేల అవినీతిని ఆధారాలతో సహా బయపెడుతూ వణుకు పుట్టిస్తున్నారని, ఇందుకు ధర్మవరం ఎ మ్మెల్యే రాజకోట రహస్యమే నిదర్శనమన్నారు. చివరకు అధికార పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలే లోకేష్‌ను అడ్డుకునేందుకు బయటకు వస్తున్నారంటే.. ఆయనకు ఎంత భయపడుతున్నారో అర్థమవుతోందన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతూ లోకేష్ విసురుతున్న సెల్ఫీ ఛాలెంజ్‌లు అధికార పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయన్నారు. మొత్తం మీద ఈ వంద రోజుల పాదయాత్ర అన్ని వర్గాలకు ఎంతో భరోసా ఇచ్చిందని, వైసీపీ మాత్రం వందల అడుగుల లోతుకు తొక్కిందని పరిటాల సునీత అన్నారు.

## కలెక్టరేట్‌లో మిల్లెట్ మార్ట్ ప్రారంభం




మిల్లెట్ మార్ట్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ గౌతమి

అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 15 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్ కార్యా లయం ఆవరణలో డిఆర్‌డిఎ ఆధ్వర ్యంలో మిల్లెట్ హౌస్‌ను జిల్లా కలెక్టర్ గౌతమి సోమవారం ప్రారంభించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్స రంలో భాగంగా ఈ మార్ట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిరుధాన్యాల వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వర చిరుధాన్యాల కేంద్రం, గార్లదిన్నె ప్రాణి హోమ్ ఫుడ్ ్స, కూడేరు రైతు నేస్తంఫుడ్ ప్రాడక్ట్ ్స, మిల్లెట్ హౌస్ ఇల్లు తయారు చేసిన వివిధ రకాల తినుబండారాలు కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డిఆర్‌డిఎ సిబ్బంది, స్వయం సహాయక బృందాలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్‌ప్రకాష్‌ని కలిసిన ఎల్ఎం.మోహన్‌రెడ్డి

అనంతపురం, మే 15 ప్రభాతవార్త బ్యూరో

విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్‌ని కార్యాలయంలో అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎల్.ఎమ్.మోహన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు.

### పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని వినతి

యల్లనూరు, మే 15 ప్రభాతవార్త

అకాల వర్షాలు, వడగండ్లవర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వర్షాలకు, ఈదుగాలులకు పంటలు నష్టపోయిన రైతులకు పంటల ఆధారంగా కనీసం ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసూ ్త డిప్యూటి తహశీల్దార్ శ్వేతకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, రాజారామిరెడ్డి, ఓబులేసు, రమేష్, రామాంజులు, మునేంద్ర, వెంకటకొండ, యల్లనూరు మండల రైతులు పాల్గొన్నారు.



డిటి శ్వేతకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

### వడదెబ్బకు గురై మహిళ మృతి

పుట్లూరు, మే 15 ప్రభాతవార్త

వడదెబ్బకు గురై ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని పి.చింతలపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీదేవి అనే మహిళ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేది. రోజు మాదిరిగానే పొలంలో మొక్కజొన్న కంకులు కోవ డానికి వెళ్లి వాటిని కుప్పకు వేసే సమయంలో ఎండ తీవ్రత తట్టుకోలేక ఒక్కసారిగా అస్వస్థతకు గురై సొమ్మసిల్లి పడిపోయింది. తోటి కూలీలు 108 వాహనంలో తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు. ఆసుపత్రికి తరలించేలోపే మహిళ మృతి చెందింది.



మృతి చెందిన మహిళ

### నేడు సింగవరంలో గడపగడపకు మన ప్రభుత్వం

యల్లనూరు, మే 15 ప్రభాతవార్త

మండలంలోని సింగవరం గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ కొండన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆయన తెలియచేశారు.



ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

